

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 208 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం, 28, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# దేవుని సొమ్మును దొంగిలిస్తున్నారు !



దేవుని భయం లేని దగాకోరులు.

పవిత్ర ఆలయాన్ని అపవిత్రపరుస్తున్నారు.

దేశంలో ప్రతి ఆలయంలో ఇదే తంతు నడుస్తుంది.

దేవుని సొమ్మును దొంగ వ్యాపారానికి వాడుకుంటున్నారు.

తిరుపతి లడ్డు కల్తీ అంటూ గింజుకున్నోలంతా ఎక్కడ పోయారు.

ఆలయంలో జరిగిన దొంగతనం చూస్తుంటే ఒళ్ళు గగ్గుర్లు పెడుతున్నాయి.


హిందూ మతం అంటూ ఎగిరిపడ్డోలంతా యాడ పోయారు.

దేశాన్ని మొత్తం అప్రతిష్ట పాలు చేశారు.

వందేళ్ల చరిత్ర కలిగిన ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మౌనంగా ఉన్నారు.

దేవుని నిధులను దోచుకోవడమే కాకుండా దర్జాగా తిరుగుతున్నారు : డాక్టర్ బరిగెల శివ







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అయోధ్య రామ మందిరంలో జరిగిన దొంగతనం భారతదేశ ప్రతిష్టను పూర్తిగా దెబ్బతీసిందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.భారత దేశంలో హిందువులు తప్ప వేరే మతస్థులు జీవించడానికి వీలులేదనే స్థాయిలో విజృంభించిన హిందూ దళపతులు హిందూ పండితులు మేధావులు హిందూ రాజకీయ నాయకులు,హిందూ కార్యకర్తలు ఇతర మతస్తులపై విపరీతంగా దాడులు చేసి చాలాచోట్ల చేసి దేశంలో హిందూ మతం తప్ప వేరే మతం ఉండకూడదని స్థాయిలో విజయం నుంచి నేడు అయోధ్య రామ మందిరంలో జరిగిన కోట్లాది రూపాయల దొంగతనంపై మాట కూడా మాట్లాడకపోవడం దేశ ఆత్మ గౌరవాన్ని దేశ ప్రతిష్టను ఇతర దేశాల ముందు తాకట్టు పెట్టినట్టుగా ఉందని ఘాడంగా హెచ్చరించారు.అంగరంగ వైభవంగా ఆరంభించుకున్న అయోధ్య రామ మందిరానికి దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ దేశాల్లో స్థిరపడ్డ హిందువులు హిందూ మత ప్రచారకులు హిందూ ధర్మకర్తలు హిందూ శ్రేయోభిలాషులు హిందూ కార్యకర్తలు హిందూ రాజకీయ నాయకులు పెద్ద స్థాయిలో రామాలయానికి నిధులు సమర్పించారని వాటి లెక్కలు గాని వాటి ఆధారాలను గాని ట్రస్ట్ రూపంలో జరుగుతున్న సేవలను గాని ఎక్కడ బయటకు తెలియనియకుండా జాగ్రత్త పడిన ఆలయ పెద్దలు అకస్మాత్తుగా వందల కోట్ల కుంభకోణం జరిగిందని తెలియగానే ఒకసారిగా దేశం మొత్తం అవాక్కయిందన్నారు.దేశంలో 12 సంవత్సరాలుగా అవినీతి జరుగు ఉండడం సాధారణంగానే సాగిపోతుండగా ఉన్నపాటుగా ప్రయోధ్య రామ మందిరంలో జరిగిన నిధుల దొంగతనం కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని దానికి కారకులైన వ్యక్తులు మాత్రం దర్జాగా సంతోషంగా తిరుగుతున్నారని విమర్శించారు.దేశం మొత్తంగా ప్రతి రాష్ట్రంలో ప్రతి ఆలయంలో ఇదే రకమైన దొంగతనాలు ఇదే రకమైన ఆలయ నిధుల దోపిడీ జరుగుతుందని ప్రతి రాష్ట్రంలోని ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆస్తులు ధర్మకర్తల ఆస్తులు ఆలయ పండితుల ఆస్తులు అధికారుల ఆస్తులు లెక్కలేనంతగా పెరిగిపోవడానికి ప్రధాన కారణం భక్తుల విశ్వాసాన్ని భక్తుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని నిధులను రాబట్టుకుంటూ వ్యాపారాలు చేస్తున్నారని అవహేళన చేశారు.రామ మందిరంలో జరిగిన నిధుల

- మిగతా 2లో..

## జర్నలిస్టులకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్

పెన్ను పట్టినా, కెమెరా పట్టినా వార్తా సేవలో ఉ ఉన్నవారంతా జర్నలిస్టులేనన్న అభిప్రాయం

నిజాలను వెలుగులోకి తెచ్చిన మీడియాపై కక్షసాధింపు కేసులపై చర్చ

యూట్యూబ్, శాటిలైట్, ప్రింట్ మీడియా ప్రతినిధుల హక్కులపై దృష్టి

జర్నలిస్టు సంఘాల పాత్రకు ప్రాధాన్యం

వైరల్ సందేశంపై అధికారిక స్పష్టత అవసరం

4



## అర్హుల ఓట్లు తొలంగించకుండా చూసుకోవాలి

సర్ కార్యక్రమాన్ని సీరియస్‌గానే తీసుకోవాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



7

## ముంబైలో భారీ ఉగ్రకుట్ర భగ్నం

5

విషపు గుళికల పంపిణీని భగ్నం చేసిన పోలీసులు

## పుంజుకుంటున్న నైరుతి రుతుపవనాలు

చురుకుగా కదులుతున్నాయన్న వాతావరణ శాఖ

7






## కేయూలో కొత్తదందా

రాత్రి వేళలో డ్రగ్స్ సరఫరా చేయబడుతున్నట్లు సమాచారం

సారు పంచే డ్రగ్స్ కోసం జంతువుల్లా ఎగబడుతున్నదెవరు

రాత్రి వేళలో" ఆ "విభాగంలో అక్రమమైన దందా

పేరుకే సారు చేసేవాన్ని దగుల్బాజీ పనులు

డ్రగ్స్ నిర్మూలించండంటూ పైగా మీటింగులు

మహిళలను వేధించడంలో వానికన్న గొప్పోడు లేడు

వాని ఆనందం కోసం విశ్వవిద్యాలయాన్ని పాడు చేస్తున్నాడు

4

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పుంజుకుంటున్న నైరుతి రుతుపవనాలు

**చురకుగా కదులుతున్నాయన్న వాతావరణ శాఖ**

**హైదరాబాద్,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడింది. అయితే తాజాగా రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, దీని ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రానున్న ఏడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టంచేసింది. వాతావరణ కేంద్రం తాజా అంచనాల ప్రకారం.. ఇవాళ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీచేశారు. వీటితోపాటు హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షసూచన నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీచేసింది. జూలై 2వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొన్నది. ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే నమోదయ్యే సూచనలు ఉన్నాయని వివరించింది. ఇక రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండటంతో ఉక్కపోత నుంచి నగరవాసులకు ఉపశమనం లభించింది. ఇవాళ మధ్యాహ్నం తర్వాత తేలికపాటి జల్లులతో ప్రారంభమై, సాయంత్రం 6 గంటల తర్వాత వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రి వేళ నగరంలో భారీ వర్షం కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

# సింగరేణి కార్మికుల హక్కుల రక్షణకు వెనకాడం

**ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**గోదావరిఖని,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ సమ్మెకైనా వెనుకాడదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. జీడీకే-11వ ఇం÷-లైన్ లో శనివారం జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం లో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించేందుకు ఏఐటీయూసీ ముందుంటుందన్నారు. సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం గా యాజమాన్యం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకున్న వాటిని యాజమాన్యం అమలు చేయనందుకు నిరసిస్తూ 31 డిమాండ్ ల పై సమ్మె నోటీసు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై ఈ నెల 25న హైదరాబాద్ లో ఆర్ఎల్సీ వద్ద చర్చలు జరిగాయని, జూలై 10 లోపు పరిష్కారం చేసుకోవాలని ఏఎల్సీ యాజమాన్యానికి సూచించించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం సమ్మె నోటీసులోని డిమాండ్ ల పై పరిష్కారం చేయాలని, లేకుంటే అన్ని కార్మిక సంఘాలతో చర్చించిన తర్వాత సమ్మెకు పిలుపునిస్తామని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వీరభద్రం, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్దమల్ల రాజు, నాయిని శంకర్, గొడిశల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుని సొమ్మును దొంగిలిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

దొంగతనంపై విచారణ కొనసాగుతుండగా ఏకంగా ఆలయ పండితులే నోట్ల కట్టలను చేతిలో పట్టుకొని బయటకు దారిమాలిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుండగా రామ మందిరంలో జరిగిన దొంగతనంపై 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆర్ఎస్ఎస్ పెద్దలు పల్లెత్తు మాట మాట్లాడకపోవడం దేశ ప్రజలను తీవ్రమైన దిగ్భ్రాంతులోనికి నెట్టివేసిందన్నారు.బీహార్ గుజరాత్ ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ పశ్చిమ బెంగాల్ ఆంధ్రప్రదేశ్ చతిస్గడ్,ఢిల్లీ,రాష్ట్రాల ముఖ్యమంత్రులు అయోధ్య రామ మందిరంలో జరిగిన దొంగతనంపై మాట్లాడకపోవడం ఏ విధంగా అర్థం చేసుకోవాలో దేశ ప్రజలకు తెలియజేయాలని హెచ్చరించారు.రామ మందిర చరిత్రను వివరిస్తూ దేశ ప్రజల మనోభావాలను హిందూ భక్తుల విశ్వాసాలను చదరగొట్టిన చెల్లాచెదరు చేసి దొంగతనానికి పాల్పడిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.భారతదేశం హిందూదేశం అని ప్రకటించడానికి పెద్ద స్థాయిలో కుతూహల పడుతున్న బీహార్ ముఖ్యమంత్రి లాంటి నాయకుడు దేశ హోం మంత్రి దేశ ప్రధాన మంత్రి వీళ్లంతా దేశ ప్రజలకు ఏమని సమాధానం చెప్తారోనని ఆత్రుతంగా ఎదురుచూస్తున్న సందర్భంలో పూర్తిగా మౌన ప్రదర్శన పాటిస్తూ దొంగతనం చేసిన వాళ్ళు మనోళ్లేగా అనే కోణంలో సర్దుకుపోయే విధానాన్ని అవలంబిస్తున్నట్లుగా కనిపిస్తుంది అన్నారు.అయోధ్య రామ మందిరంలో ఈ మధ్యకాలంలో జరిగిన విషయాలను ప్రస్ఫుటంగా వివరించారు.

**అయోధ్య'లో దొంగలు పడ్డారు!**

"నాకు చాలా విషయాలు తెలుసు! నిజం చెబితే నేను ఇబ్బందుల్లో పడతాను.వాళ్లు చాలా శక్తివంతులు.సమయం వచ్చినప్పుడు నేనే మాట్లాడతాను! అప్పటి వరకు నన్ను అడక్కండి" ప్రస్తుత బీజేపీ ఎంపీ,ఉత్తరప్రదేశ్‌కి చెందిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఈనెల 17వ తేదీన మీడియాతో చేసిన వ్యాఖ్యలివి.నిప్పు లేకుండా పొగరాదని...అయోధ్య ఆలయంలో వందల కోట్ల రూపాయలు తినేశారని బహిరంగంగా బ్రిజ్ భూషణ్ ఆరోపించారు.ఈయన అంతలా భయపడి పోవటానికి కారణమైన ఆ పెద్ద మనుషులు ఎవరు? రామ జన్మభూమి ఉద్యమంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన,ఆరుసార్లు పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన బ్రిజ్ భూషణ్ లాంటి వ్యక్తే ఇలా భయపడితే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి?ధర్మసేనకు చెందిన సంతోష్ ధూబే మాట్లాడుతూ తాము కర్ సేవక్ పురంలో భద్రపరిచిన బంగారు,వెండి,అష్టధాతువులతో తయారైన 1250 రామ్ శిలలు (ఇటుకలు) దేశంలోని వివిధ ప్రాంతాలు,విదేశాల నుంచి వచ్చినవి కనపడటం లేదని వాటి స్థానంలో మట్టి ఇటుకలు ఉన్నాయని ఆరోపించారు. రామ మందిరం ట్రస్ట్ లోని కొందరు కీలక పదాధికారులపై అనుమానాలు ఉన్నాయని,వారి పేర్లను ప్రస్తావిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదును పోలీసులు తిరస్కరించడంతో,కోర్టులో కేసు దాఖలు చేశారు.రామ జన్మభూమి కేసులో కీలకమైన వ్యక్తిగా పనిచేసిన మహంతు ధర్మదాసు మాట్లాడుతూ ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో కాదు.సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఇవన్నీ ఒక ఎత్తు అయితే ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య కార్యదర్శిగా పనిచేసి రిటైర్ అయిన ఐఏఎస్ అధికారి,రామ జన్మభూమి ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేన్ మిశ్రా మాట్లాడుతూ అయోధ్య ఆలయ నిర్వహణలో ప్రక్షాళన అవసరమని,తీవ్ర లోపాలున్నాయని,భక్తుల విశ్వాసాలను దెబ్బతీయడంతో పాటు,ఆలయ పరిపాలనా వ్యవస్థలోని లోపాలు కళ్లకు కట్టినట్టు తన అనుభవాన్ని వివరించారు.ఆలయంలో 1500 మంది విధులు నిర్వహిస్తున్నారని,వీరిలో చాలా మంది వలంటీర్లని వీరికి బాధ్యతలు అప్పగించడానికి సరైన వ్యవస్థ లేకపోవడం,జవాబుదారీతనం లోపించటం,విరాళాల లెక్కల్లో అవకతవకలు చోటు చేసుకోవడం,ఒక ఆలయ ఉద్యోగి ఇంటి నుంచి నగదు స్వాధీనం చేసుకోవడం వంటివి తనను కలతకు గురిచేశాయని అన్నారు.ఆలయ నిర్వహణను అనుభవజ్ఞులైన వారికి అప్పచెప్పాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదిత్య యోగి మిశ్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."రాముని ఆలయం కోసం 500 ఏళ్లు ఆగాము.సిట్ నివేదిక వచ్చేవరకు పదిహేను రోజులు ఆగలేరా? ఆధారాలు ఉంటే సిట్‌కు సమర్పించండి"అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**రామాలయంలో ఏం జరుగుతోంది?**

అయోధ్య రామాలయంలో ఏం జరుగుతుందన్న ప్రశ్న భక్తుల నుంచి ఎదురవుతున్నది.భక్తులు ఇచ్చిన సొమ్ములు,బాల రాముని అభరణాలు,ఆస్తులు భద్రమేనా? అన్న సంశయం వీరిలో వ్యక్తమవుతున్నది.అయోధ్య ఆలయంలో భక్తులు ఇచ్చిన కానుకలు,రాముని ఆభరణాలు చోరీకి గురిఅయ్యాయని గత కొంతకాలంగా విమర్శలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించలేదు.పైగా ఇవి ఆరోపణలేనని కొట్టిపారేస్తూ వచ్చారు.రామ జన్మభూమి ట్రస్టులో వివాదాలు ముదిరి ఒకరిపై...మరొకరు ఆరోపణలు చేసుకునే స్థాయికి వెళ్లటంతో రాముని ఆలయంలో ఏం జరుగుతుందన్న చర్చ...జాతీయ మీడియాలో చోటుచేసుకోవడంతో ఈ సమస్యపై యూపీ ప్రభుత్వం అనివార్యంగా స్పందించాల్సి వచ్చింది.ముగ్గురు అధికారులతో ప్రత్యేక విచారణ బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. రామాలయానికి చెందిన రామ్ శంకర్ యాదవ్ అలియాస్ టిన్ను యాదవ్,లవకుష్ మిశ్రా,అనుకల్ప్ మిశ్రా మరో ఇద్దరి ఆధ్వర్యంలో చోరీలు జరిగాయని ఫిర్యాదులు వచ్చినా పోలీసులు కేసు నమోదు చేయలేదు.వీరిలో లవకుష్ మిశ్రా ఇంటి నుంచి 12 లక్షల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నా ఇప్పటివరకు ఒక్కటంటే ఒక ఎఫ్ఐఆర్ ను కూడా నమోదు చేయకపోవడం విశేషం. సిట్ విచారణలో పదకొండు నెలల్లో ఆలయ భద్రత కోసమే పది కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్టు తేలింది.అయినా గడచిన 45 రోజుల సీసీ ఫుటేజ్ మాత్రమే అందుబాటులో ఉందని,ఉన్న ఫుటేజ్ కూడా ట్యాంపరింగ్‌కు గురైందని అంటున్నారు.హుండీల నుంచి నగదు,నగలు మాయమవడం,ఇతర చోరీ వ్యవహారాల గురించి 200 మందికి పైగా విచారిస్తున్నారని,ఇందులో 125 మంది విచారణ పూర్తయిందని మీడియాలో వార్తా కథనాలు వచ్చాయి..2025 జనవరి,ఫిబ్రవరి నెలలలో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా హుండీల ద్వారా వచ్చిన సొమ్ముకు లెక్కా...పత్రం లేకుండా పోయిందని సిట్ గుర్తించింది.బంగారం,వెండి,నగలు,వజ్రాలు వంటి కానుకలకు వచ్చిన రశీదులకు...ఆలయంలో ఉన్న రికార్డులకు సరిపోవటం లేదని తేలింది.మహా కుంభమేళా సందర్భంగా ప్రతిరోజు పది లక్షల మంది భక్తులు అయోధ్యను సందర్శించారని హుండీలు గంటల వ్యవధిలో నిండిపోయేవని,రెండు నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగిందని,ఈ రెండు నెలల పాటు వచ్చిన విరాళాలు,కానుకలకు సరైన లెక్కలు లేవని తేలింది.సీసీటీవీ ఫుటేజీలు డిలీట్ చేసి ఉన్నట్టుగా అధికారులు గుర్తించారు.దీంతో ఆలయ సిబ్బంది తమకు తెలియకుండా అయోధ్య విడిచి వెళ్లకూడదని సిట్ ఉద్యోగులకు ఆంక్షలు పెట్టింది. దేశంలోని ఆలయాలన్నింటినీ ప్రభుత్వ పెత్తనం నుంచి తొలగించి...అయోధ్య తరహాలో హిందూ సమాజానికి అప్పగించాలని,ఆరెస్సెస్ అనుయాయ సంఘాలు దేశమంతటా హిందూ శంఖారావ సభలు పెట్టి యాగీ చేస్తున్న సందర్భాలను ఒకసారి గుర్తుకు చేసుకోండి.స్వయంగా ప్రధాని మోడీ పదకొండు రోజులపాటు ప్రత్యేక దీక్షను చేపట్టి 2024 జనవరి 22న అయోధ్యలో రామాలయ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రధాన అతిథిగా పాల్గొని మోడీ చేసిన ప్రసంగం గుర్తుచేసుకుంటే శతాబ్దాల నిరీక్షణకు ముగింపు పలికామని,రామమందిరాన్ని దేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా అభివర్ణించిన విషయం గుర్తుందిగా!


**పైన పటారం..లోన లొటారం**

దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఆలయం...పైన పటారం కనిపిస్తున్నది.మేడిపండు చందంగా తయారైన ఈ వ్యవహారంలో బీజేపీ పరివారానికి దేవుని మీద భక్తి కంటే...దేవుని ఆస్తులు,కానుకలు,హుండీల మీదనే కన్ను ఉన్నట్టుగా నిరూపితమైంది.అయోధ్యలోని రామమందిర నిర్వహణ ట్రస్టు విడుదల చేసిన ఆదాయ వివరాలను పరిశీలిస్తే 2024 -- 25 ఆర్థిక సంవత్సరంలో ఆలయం మొత్తం ఆదాయం సుమారు రూ.327 కోట్లుగా ఉంది.ప్రకటించిన ఆదాయంలో భక్తుల విరాళాలు రూ..153 కోట్లుగా పేర్కొన్నారు. రూ.5 వేల కోట్ల ఆస్తులున్న తిరుమలలో భక్తుల సంఖ్య రోజుకు 70 వేల నుంచి 75 వేల మంది వస్తుంటారు. సెలవు,ప్రత్యేక దినాలలో 90 వేల నుంచి లక్ష మందికి పైగా వస్తుంటారు.టీటీడీకి రోజుకు సరాసరిన 3 నుంచి 5 కోట్ల రూపాయల వరకు ఆదాయం ఉంటుంది.తిరుమల ఆలయంలో లక్ష మంది లోపు దర్శించుకుంటే సరాసరిన రోజుకు నాలుగు కోట్ల ఆదాయం వస్తుంటే అయోధ్య ఆలయాన్ని 2025 జనవరి,ఫిబ్రవరి నెలలలో రెండు నెలల పాటు సరాసరిన పది లక్షల మంది ప్రతిరోజూ దర్శించుకుంటే ఆదాయం ఏ స్థాయిలో ఉండాలి? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.రామ మందిరం ట్రస్ట్ ప్రకటించిన వార్షిక ఆదాయంపై అనుమానాలు ఎవరికైనా తలెత్తుతాయి. అయోధ్య ఆలయంలో జరుగుతున్న తంతుపై కిమ్మనకుండా హిందుత్వ వాదులు కూర్చున్నారు.దేశంలోని ఆలయాలను హిందూ సమాజానికి అప్పజెప్పాలని,ప్రభుత్వ పెత్తనం నుంచి విముక్తి కల్పించాలని,దేశమంతటా హిందూ శంఖారావం పేరిట సభలు జరుపుతున్న విశ్వహిందూ పరిషత్ పెద్దలకు,అయోధ్య ఆలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మఠాధిపతులు,పీఠాధిపతులు,సాధుసంతులకు ఎందుకు నోట మాట రావడం లేదు.తిరుమల ఆలయ వివాదాలైతే అయినదానికి...కాని దానికి విరుచుకుపడే పెద్ద మనుషులకు నోరు పెగలకపోవడానికి కారణం? ఈ వివాదాల వెనుక మోడీ పరివారం ఉందనే కదా! బాల రాముడికి...బాలారిష్టాలు తప్పిపోయి...భక్తి విశ్వాసాలతో భక్తులు సమర్పించిన కానుకలకు భద్రత రావాలని కోరుకుందాం.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీల్లో ఇతర వర్గాల ఆధిపత్యం చెల్లదు: ఆరెల్లి మల్లేష్

**దళిత,గిరిజన జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జూన్ 29న హైదరాబాద్‌లో ఐడపీఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి**

**పెద్దపల్లి (జై భీమ్ న్యూస్)**



రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీల్లో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ దళిత, గిరిజన జర్నలిస్టులను అణగదొక్కే ప్రయత్నాలను సహించబోమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళిత, గిరిజన జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, సముచిత ప్రాతినిధ్యం కోసం ఈ నెల జూన్ 29న హైదరాబాద్‌లోని ఐడపీఆర్ కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల నుంచి దళిత, గిరిజన జర్నలిస్టులు, ప్రజాసంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తున్న విలేకరులను కుల వివక్షతో పక్కన పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రిడిటేషన్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీలకు తప్పనిసరిగా ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దళిత, గిరిజన జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం విద్యా రాయితీలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని, జూన్ 29న జరిగే కమిషనర్ కార్యాలయ ముట్టడి ద్వారా దళిత, గిరిజన జర్నలిస్టుల ఐక్యతను, ఉద్యమ స్ఫూర్తిని ప్రభుత్వానికి చాటుతామని ఆరెల్లి మల్లేష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈదునూరి జైపాల్,అవునూరి సంపత్, మాచర్ల వంచి కృష్ణ, రేవెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజులుగా మిషన్ భగీరథ పైపు లీకేజీ.. కలుషిత నీరు సరఫరాపై గ్రామస్తుల ఆందోళన

**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**



రాయపర్తి మండలం, తీర్మాలయాపల్లి గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి పైపు పగిలిపోవడంతో తాగునీరు కలుషితమవుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపు లీకేజీ కారణంగా మురుగు నీరు తాగునీటిలో కలిసే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. గ్రామ సర్పంచ్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్య ఏర్పడి 15 రోజులు గడిచినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కలుషిత నీటి వల్ల గ్రామ ప్రజలు వైరల్ జ్వరాలు, విరేచనాలు, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే లీకేజీని మరమ్మతు చేసి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వారు హెచ్చరిస్తున్నారు.

# అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ కలకలం

**40 రోజుల్లో 70 సార్లు దొంగతనం.. ప్రత్యేక దర్యాప్తులో సంచలన నిజాలు**

**అయోధ్య, జూన్ 26 (జై భీమ్ న్యూస్) :**

అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ ఘటనలు సంచలనం సృష్టిస్తున్నాయి. గత 40 రోజుల్లో దాదాపు 70 సార్లు చోరీ జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 మధ్య కాలంలో ఆలయంలో విరాళాల రూపంలో వచ్చిన నగదు, ఆభరణాల చోరీ జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక బృందం సుమారు రూ.79.85 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, ఆలయ సిబ్బందిలో ఒకరు సీసీ కెమెరాలకు అడ్డంగా నిలబడి ఉండగా, మరికొందరు విరాళాల పెట్టెలోని డబ్బును చోరీ చేసేవారు. అనంతరం ఆ నగదును స్నానాల గదిలో దాచి, అనువైన సమయంలో బయటకు తీసుకెళ్లి పరస్పరం పంచుకున్నట్లు గుర్తించారు. అదేవిధంగా, విరాళాల నగదును బ్యాంకుకు తరలించే సమయంలో కూడా కొంత మొత్తాన్ని పక్కకు మళ్లించి మరో విధంగా చోరీ చేసినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం వెల్లడించింది. నగదుతో పాటు, భక్తులు బాలరాముడికి సమర్పించిన చెవిపోగులు, ముక్కు పుడకలు, గాజులు, కాలి గజ్జెల వంటి ఆభరణాలు కూడా చోరీకి గురైనట్లు తెలిసింది. ఈ ఘటన ఆలయ భద్రతా వ్యవస్థపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.



కేసుకు సంబంధించిన మరిన్ని కోణాల్లో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నేడు జిల్లాలో పల్స్ పోలియో మహాయజ్ఞం

**84,301 మంది చిన్నారులకు పోలియో చుక్కల లక్ష్యం - 460 కేంద్రాల ఏర్పాటు**

**ఒక్క చిన్నారి కూడా మిగలకుండా ఇంటింటికీ ప్రత్యేక బృందాల పర్యటన**

**పోలియో నిర్మూలనే లక్ష్యం -- తల్లిదండ్రులు తప్పనిసరిగా సహకరించాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.డి. రాంకుమార్**

**హన్మకొండ, 28 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో మహాయజ్ఞానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగలకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.డి. రాంకుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. పోలియో అనేది చిన్నారులను జీవితాంతం వైకల్యానికి గురిచేసే ప్రమాదకర వైరస్ వ్యాధి అని, దీనికి శాశ్వత చికిత్స లేకపోయినా పోలియో చుక్కల ద్వారానే పూర్తిగా నివారించవచ్చని వారు పేర్కొన్నారు. అందుకే ప్రతి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని తెలిపారు. గతంలో ఎన్నిసార్లు పోలియో చుక్కలు వేసినా, ఈ కార్యక్రమంలో కూడా మరోసారి తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, రోటరీ, లయన్స్ క్లబ్‌ల ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 9,90,334 మంది జనాభా, 2,13,883 కుటుంబాలు ఉండగా, 0 నుంచి 5 సంవత్సరాల లోపు 84,301 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 460 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 138 పట్టణ ప్రాంతాల్లో, 322 గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రాలు పనిచేయనున్నాయి. అదనంగా వలస కార్మికులు, ప్రయాణికులు, సంచార జాతుల పిల్లలను గుర్తించేందుకు 27 మొబైల్ బృందాలు, 12 ట్రాన్సిట్ బృందాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు 1,804 మంది సిబ్బంది, 27 మంది మొబైల్ పర్యవేక్షకులు, 66 మంది సీనియర్ పర్యవేక్షకులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు సేవలందించనున్నారు. జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రత్యేక పర్యవేక్షణతో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. అనంతరం జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ ప్రత్యేక బృందాలు వెళ్లి మొదటి రోజు కేంద్రాలకు రాని చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నాయి. ఒక్క చిన్నారి కూడా మిగలకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారులు, నిర్మాణ ప్రాంతాలు, ఇటుక బట్టీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, సంచార జాతుల నివాస ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ బృందాలు 24 గంటల పాటు విధులు నిర్వహించి ప్రయాణంలో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయనున్నాయి. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యమే అత్యంత కీలకమని పేర్కొన్న డాక్టర్ ఎస్.డి. రాంకుమార్, డాక్టర్ జ్ఞానేశ్వర్, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారిని సమీప పోలియో కేంద్రానికి తీసుకువెళ్లి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని కోరారు. చిన్నారికి జలుబు, దగ్గు లేదా స్వల్ప జ్వరం ఉన్నప్పటికీ పోలియో చుక్కలు వేయించవచ్చని, ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. “రెండు చుక్కలు... జీవితాంతం రక్షణ” అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చుతూ, హనుమకొండ జిల్లాను పూర్తిస్థాయి పోలియో రహిత జిల్లాగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.డి. రాంకుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు.




# రైతు భరోసా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**జూలై 5 వరకు రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి. విజయ్ చంద్ర విజ్ఞప్తి**

**హన్మకొండ, 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులు వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి. విజయ్ చంద్ర కోరారు. ఈ నెల 15వ తేదీ నుంచి సీసీఎల్ఏ ఆధ్వర్యంలోని ధరణి పోర్టల్‌లో నమోదు కాని రైతులు, అలాగే బ్యాంకు ఖాతా వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైన రైతుల నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఒక్కో అర్హ రైతుకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. గత సీజన్లలో సాంకేతిక కారణాల వల్ల ఆర్థిక సాయం జమ కాకపోయిన రైతులు, నాలుగు సీజన్లుగా బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయని వారు, మొబైల్ నంబర్ మారిన వారు, ఒకే మొబైల్ నంబర్‌కు ఒకటి కంటే ఎక్కువ ఆధార్ నంబర్లు అనుసంధానమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ లేదా రద్దు చేసిన చెక్కు (కాన్సల్డ్ చేక్), రైతు భరోసా దరఖాస్తు ఫారం, మొబైల్ నంబర్ మార్పులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని




సూచించారు. అర్హులైన రైతులు తమ పరిధిలోని ఏఈవో లేదా ఎంఏఓ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని, అవసరమైన వివరాల కోసం సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. రైతు రిజిస్ట్రీ (ఫార్మర్ రిజిస్ట్రీ)లో పేర్ల నమోదు చేసుకునేందుకు జూలై 5, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వెల్లడించారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా రైతులు వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# జర్మనీ పర్యటనకు కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

**హన్మకొండ, జూన్ 27 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక విద్యా ప్రతినిధి బృందంతో కలిసి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి జర్మనీకి అధికారిక పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 28 నుంచి జూలై 6 వరకు ఈ పర్యటన కొనసాగనున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, విదేశీ విశ్వవిద్యాలయాలతో విద్యా పరస్పర మార్పిడిని మరింత బలోపేతం చేయడం, అంతర్జాతీయ విద్యా సహకారాలను విస్తరించడం, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి రాష్ట్ర ఉన్నత విద్యా లక్ష్యాల సాధనలో భాగంగానే ఈ అధికారిక పర్యటన చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జర్మనీ పర్యటన సందర్భంగా అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలను సందర్శించి విద్యా విధానాలు, పరిశోధనా అవకాశాలు, సాంకేతిక ఆవిష్కరణలు, విద్యార్థి–అధ్యాపక మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలపై చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన ద్వారా కాకతీయ విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ స్థాయిలో విద్యా, పరిశోధన రంగాల్లో కొత్త అవకాశాలు లభించనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డితో పాటు కాకతీయ విశ్వవిద్యాలయం రూసా నోడల్ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి కూడా ఈ అధికారిక పర్యటనలో పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ప్రతినిధి బృందంలో భాగంగా తెలంగాణ ఉన్నత విద్యా రంగానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డికి, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జర్మనీ పర్యటన విజయవంతమై కాకతీయ విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ విద్యా భాగస్వామ్యాలు, పరిశోధన సహకారాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# నేడు కేయూలో పీవీ నరసింహారావు 105వ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి హాజరు**

**హన్మకొండ, 28 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

భారతరత్న, భారతదేశ మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు 105వ జయంతి వేడుకలను ఆదివారం (జూన్ 28) ఉదయం 10 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగం అలుమ్ని హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు కేయూ పి.వి. నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం గౌరవ అతిథిగా హాజరై పీవీ నరసింహారావు దేశానికి అందించిన విశిష్ట సేవలు, రాజకీయ దూరదృష్టి, ఆర్థిక సంస్కరణలు, పరిపాలనా నైపుణ్యం, సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషిపై ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత నాయకుడిగా కొనియాడుతూ ఆయన జీవిత విశేషాలను గుర్తు చేసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పి.వి. నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన బి. బాలా మాయా దేవికి జిల్లా కలెక్టర్ స్వాగతం



**వరంగల్, 27 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన బీసీ సంక్షేమ శాఖ కమిషనర్, ముఖ్య కార్యదర్శి (ఎఫ్ఏసి) బి. బాలా మాయా దేవి, ఐఏఎస్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మొక్కను అందజేసి ప్రత్యేక అధికారికి హృదయపూర్వక స్వాగతం తెలిపారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కింద చేపట్టనున్న కార్యాచరణ, వివిధ శాఖల సమన్వయంపై చర్చించినట్లు సమాచారం. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంలో ప్రత్యేక అధికారి కీలక పాత్ర పోషించనున్నారని అధికారులు తెలిపారు. జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారంతో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.

# నగరంలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి


**హైదరాబాద్,జూన్ 27 (జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. శనివారం ఉదయం రాయదుర్గం బయోడైవర్సిటీ పార్కు చౌరస్తా సమీపంలో బైక్‌ను కారు ఢీకొంది. ఈ ఘటనలో బోరబండకు చెందిన ద్విచక్ర వాహనదారుడు నరేశ్(33) మృతి చెందగా.. మరో యువతికి గాయాలయ్యాయి. మరోవైపు ఖాజాగూడ చెరువు రోడ్డులోని ఓ ఇంజినీరింగ్ కళాశాల వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అభి ఆనంద్‌సింగ్(27) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నేడు కేయూలో పీవీ నరసింహారావు 105వ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి హాజరు**



**హన్మకొండ, 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

భారతరత్న, భారతదేశ మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు 105వ జయంతి వేడుకలను ఆదివారం (జూన్ 28) ఉదయం 10 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగం అలుమ్ని హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు కేయూ పి.వి. నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం గౌరవ అతిథిగా హాజరై పీవీ నరసింహారావు దేశానికి అందించిన విశిష్ట సేవలు, రాజకీయ దూరదృష్టి, ఆర్థిక సంస్కరణలు, పరిపాలనా నైపుణ్యం, సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషిపై ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత నాయకుడిగా కొనియాడుతూ ఆయన జీవిత విశేషాలను గుర్తు చేసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పి.వి. నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టులకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్

**పెన్ను పట్టినా, కెమెరా పట్టినా వార్తా సేవలో ఉన్నవారంతా జర్నలిస్టులేనన్న అభిప్రాయం**

**నిజాలను వెలుగులోకి తెచ్చిన మీడియాపై కక్షసాధింపు కేసులపై చర్చ**

**యూట్యూబ్, శాటిలైట్, ప్రింట్ మీడియా ప్రతినిధుల హక్కులపై దృష్టి**

**జర్నలిస్టు సంఘాల పాత్రకు ప్రాధాన్యం**

**వైరల్ సందేశంపై అధికారిక స్పష్టత అవసరం**


**జై భీమ్ న్యూస్, ఢిల్లీ:**

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కులు, భద్రత, పత్రికా స్వేచ్ఛ అంశాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. పెన్నుతో వార్తలు రాసేవారైనా, వీడియో కెమెరాతో వార్తలను ప్రసారం చేసేవారైనా సమాజానికి నిజాలు చేరవేసే బాధ్యత నిర్వహిస్తున్న వారంతా జర్నలిస్టులేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి వంటి అంశాలపై నిర్భయంగా వార్తలు రాసే లేదా ప్రసారం చేసే జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలు పెరుగుతున్నాయన్న ఆందోళనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మీడియా స్వేచ్ఛ, జర్నలిస్టుల రక్షణపై న్యాయవ్యవస్థ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్, ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జర్నలిస్టు సంఘాల పాత్ర కీలకమని వర్గాలు చెబుతున్నాయి. జర్నలిస్టులపై నమోదు అయ్యే వివాదాలు, ఫిర్యాదులు నిష్పాక్షికంగా విచారణకు రావాలని కోరుతున్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, నిజాలను వెలికితీసే మీడియాపై అనవసర ఒత్తిళ్లు, బెదిరింపులు ఉండకూడదని పలువురు పేర్కొంటున్నారు. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సుప్రీంకోర్టు ఆదేశాలపై అధికారిక ధృవీకరణ కోసం ఎదురుచూస్తున్నారు.

# కొత్తపెల్లి రమణ విగ్రహానికి నివాళు లర్పించిన డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**హన్మకొండ (మొగిలిచర్ల), 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు, దివంగత కొత్తపెల్లి రమణ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొగిలిచర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత కొత్తపెల్లి రమణ విగ్రహాన్ని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆవిష్కరించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రమణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కొత్తపెల్లి రమణ అంకితభావంతో పనిచేశారని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజలతో మమేకమై నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం శ్రమించిన యువ నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం దివంగత రమణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రమణ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని దివంగత కొత్తపెల్లి రమణకు ఘనంగా నివాళులర్పించారు.



# యువత నైపుణ్యాభివృద్ధితోనే వికసిత్ భారత్ సాధ్యం





**వరంగల్ కుషల్ మహోత్సవ్‌లో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజుల పిలుపు**

**హసన్‌పర్తి, 28 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారానే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేయగలమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కళాశాలలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "వరంగల్ కుషల్ మహోత్సవ్ -- కుషల్ భారత్, వికసిత్ భారత్" కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వరంగల్ అని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన వరంగల్, రాబోయే రోజుల్లో హెల్త్ హబ్, స్పోర్ట్స్ హబ్‌గా కూడా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. మామునూరు విమానాశ్రయం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు వరంగల్ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిస్తాయని, వీటి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఆ అవకాశాలను స్థానిక యువత అందిపుచ్చుకోవాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే సరిపోవని, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్న వారికే మెరుగైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుషల్ మహోత్సవ్ వంటి కార్యక్రమాలు యువతకు శిక్షణ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంలో కీలకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి నైపుణ్యం కలిగిన యువశక్తే ప్రధాన బలమని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని, ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి రంగంలోనూ రాణించేలా యువత తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ నైపుణ్యాభివృద్ధి ప్రదర్శనలు, శిక్షణా స్టాల్స్, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలు, పరిశ్రమల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, శిక్షణా విధానాలపై నిపుణులు విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, నేటి యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు. యువత తమ ప్రతిభను సృజనాత్మక దిశగా మలుచుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కళాశాల చైర్మన్ ఓడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందించడమే కిట్స్ కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుషల్ మహోత్సవ్‌కు కిట్స్ వేదిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. యువతలో ఆవిష్కరణలు, వ్యవస్థాపకత, స్వయం ఉపాధిపై అవగాహన పెంపొందించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కేయూలో కొత్తదందా

**రాత్రి వేళలో డ్రగ్స్ సరఫరా చేయబడుతున్నట్లు సమాచారం**

**సారు పంచే డ్రగ్స్ కోసం జంతువుల్లా ఎగబడుతున్నదెవరు**

**రాత్రి వేళలో" ఆ "విభాగంలో అక్రమమైన దందా**

**పేరుకే సారు చేసేవాన్ని దగుల్బాజీ పనులు**

**డ్రగ్స్ నిర్మూలించండంటూ పైగా మీటింగులు**

**మహిళలను వేధించడంలో వానికన్న గొప్పోడు లేడు**

**వాని ఆనందం కోసం విశ్వవిద్యాలయాన్ని పాడు చేస్తున్నాడు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో కొత్తరకమైన వ్యాపార దందా నడుస్తుందని బహుజన విద్యార్థి సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. విశ్వవిద్యాలయ రోజువారి పరిపాలన సమయం ముగియగానే అందరూ బయటకు వెళ్లిపోయాక సాయంత్రం వేళలో ఒక వ్యక్తి బ్యాగేసుకుని విభాగంలోనికి వచ్చి రాత్రంతా కూర్చుంటూ విశ్వవిద్యాలయాన్ని ఏ విధంగా నాశనం చేయాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూ లోపలికి వచ్చే సమయంలో బ్యాగులో మాదకద్రవ్యాలాంటి డ్రగ్స్ను తెచ్చి తనకు అనుకూలమైన విద్యార్థులను లోపలికి పిలిపించుకొని వాళ్లచే బయటకు పంపిస్తూ డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నాడని పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. తనకు తన అవినీతి తన అక్రమాలు మహిళా వేధింపులు గతంలో విద్యార్థినిలను వ్యసనాలకు ఉపయోగించుకున్న దుర్మార్గమైన పనులపై ప్రశ్నిస్తున్న విద్యార్థులను కేయూ అధికారులచే శిక్షింపజేస్తూ దాడులు చేయిస్తూ విపరీతంగా కొట్టిస్తూ కేసులు లేకుండా చర్యలు లేకుండా మేనేజ్ చేస్తూ గిట్టని వాళ్ళు ఎవరైనా పురుషులు మహిళలనే భేదం లేకుండా స్పాట్ వాయిస్ న్యూస్ రాస్తూ తన లాప్టాప్ నుండి విద్యార్థులకు పోస్టు చేసి పలు గ్రూపుల్లో పెట్టిస్తు వుండడమేకుండా వాని పైచాచిక ఆనందం కోసం ఏమైనా చేస్తా అడిగే నాథుడు ఎవడు లేడనే విధంగా మొరుదోపుతనాన్ని ప్రదర్శిస్తుండడం ఎస్సీ ఎస్టీ విద్యార్థులు గమనిస్తున్నప్పటికీ అధికారులు గమనించలేకపోతున్నారని దళిత విద్యార్థి సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయి. పైగా తనే డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు హీత బోధ చేస్తుండడం విడ్డూరంగా ఉందని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు. సాయంత్రం వేళలో కేయూలో కూర్చొని చిల్లర పనులకు పూసుకుంటూనే తను దొంగతనంగా అవినీతిపరంగా అక్రమమపరంగా మారకద్రవ్యాలు వ్యాప్తి చేయిస్తూ సంపాదించుకున్న కోట్ల రూపాయల సంపాదనను ఏం చేయాలో తెలియక తనకు దగ్గరగా ఉన్న కొంతమంది విద్యార్థులకు డబ్బులు పంచుతూ జర్నలిస్టులను పచ్చి బూతులు తెట్టిస్తూ వాళ్ల కుటుంబ సభ్యులను తిడుతూ వాని పబ్బం గడుపుకుంటున్నాడని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నారు. వాడి లాప్టాప్ వాడు వాడే ఫోన్ ఇంతకుముందు వాడిన ఫోన్ తో పాటు లింకులో ఉన్న నెంబర్లను అన్నింటిని క్షేత్రస్థాయిలో విచారిస్తే అంతర్జాతీయ నేరగాళ్లు చేసే పనుల కన్నా ఘోరమైన నేరాలను తలపించే విషయాలు వెలుగులోకి వచ్చే ఆస్కారం ఉందని విద్యార్థి సంఘాలు పలుమార్లు కేయూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ వాడిపై ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంతో వాడికి సహకారంగా ఉండే అక్రమ ముఠా అండదండలతో ఏకంగా సాయంత్రం వేళలో డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. కళాశాల ముగిసిన తర్వాత సాయంత్రం వేళలో బ్యాగు వేసుకొని గుట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయంలో లోనకు వచ్చి విభాగంలో కూర్చుండి అంతర్జాతీయ నేరాలను తలపించే క్రియలకు పాల్పడుతూ వాడిని ఎవ్వరూ పసిగడతలేరనే భ్రమలో వానంత క్రిమినల్ తెలివి ఎవరికీ లేదని విపరీతంగా రెచ్చిపోతున్నాడని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నారు. విశ్వవిద్యాలయంలో కోట్ల రూపాయల దోచుకోవడమే కాకుండా విశ్వవిద్యాలయంలోని మహిళలను అసాంఘిక శక్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ,తన ఇంట్లో మహిళలు కూతురు ఉన్నారన్న సంగతి మరిచిపోయి పిచ్చి కుక్క కన్నా అద్వానంగా ప్రవర్తిస్తున్నాడని విశ్వవిద్యాలయ వర్గం అంతా తీవ్రంగా చర్చించుకుంటున్నారు. మొదటి గేటులో ఉన్న సీసీ కెమెరాలు వాని రాకపోకలను ప్రతిరోజు పసిగడుతున్నప్పటికీ వాటిని మాత్రం పట్టించుకోకుండా తన దందాను కొనసాగించడం కనబడటం లేదని అనుకుంటున్నారని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో కేయూలో గంజాయి వ్యాపకము డ్రగ్స్ వ్యాపకం మాదకద్రవ్యాల వ్యాపకము మద్యం తాగుడుకు బానిసలవ్వడం లాంటి వ్యాపకం,ఓయో రూములో పొంటి తిరగడం లాంటి వ్యాపకాలు అన్ని వీడి ఆధ్వర్యంలోనే నడుస్తున్నట్లుగా దళిత సంఘాలు పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. తినడానికి తిండి లేని పరిస్థితిలో నుండి కోట్ల కోట్ల రూపాయల దొంగ సొమ్మును సంపాదించి విశ్వవిద్యాలయ చరిత్రలోనే వాన్ని మించిన దుర్మార్గుడు లేదని వాడు చేసే క్రిమినల్ నేరాల వల్ల వానికి వాడే నిరూపించుకుంటున్నాడు. ఏదేమైనా కేయూలో రాత్రి జామున బ్యాగుల్లో తెచ్చుకుంటున్న డ్రగ్స్ ను ఎవరెవరికి పంచుతున్నాడనేది బయటకు రావాలంటే విభాగం ముందు నిఘావేసి పసిగడితే తప్ప వాడి అసలు రూపం బయటపడేలా లేదని దళిత సంఘాలు హెచ్చరిస్తున్నారు.




# ఆటోను ఢీకొన్న కారు: ఒకరు మృతి

**ఏలూరు,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

భీమడోలు మండలం కూరెళ్లగూడెం – పూళ్ల గ్రామాల మధ్య 216ఏ జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ఆటోను కారు బలంగా ఢీకొట్టింది. వివరాల్లోకి వెళ్తే.. ఏలూరు దగ్గర కొప్పాక గ్రామం నుంచి ఆటోలో డ్రైవర్‌తో సహా ఐదుగురు వ్యక్తులు మేకలు కొనుగోలు చేయడానికి తాడేపల్లిగూడెం వెళుతున్నారు. కూరెళ్ల గూడెం దాటిన తర్వాత కూరెళ్లగగూడెం-పూళ్ల మధ్యలో వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి ఆటో, కారు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి పడిపోయాయి. ఆటోలో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి చనిపోగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులును చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# అధిక సాంద్రత పత్తి సాగుతో అధిక దిగుబడులు సాధ్యం

**మామునూరులో కిసాన్ మేళా - రైతులకు శాస్త్రీయ అవగాహన**

**హన్మకొండ, 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

పి.వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), మామునూరు ఆధ్వర్యంలో, కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహకారంతో జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం)లో భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు అంశంపై కిసాన్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక పత్తి సాగు పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, చీడపీడల నివారణ చర్యలపై శాస్త్రవేత్తలు సమగ్ర అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, అధిపతి డా. అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, రైతు విజ్ఞాన కేంద్రం అధిపతి నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. అరుణ జ్యోతి మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను అనుసరించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించడంతో పాటు వ్యవసాయం లాభదాయకంగా మారుతుందని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట యాజమాన్యాన్ని చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి రైతులు మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. రైతు విజ్ఞాన కేంద్రం అధిపతి నర్సయ్య మాట్లాడుతూ పత్తి పంటలో నూతన వంగడాలు, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, చీడపీడల నియంత్రణ, ఎరువుల సమతుల్య వినియోగం వంటి అంశాలపై రైతులకు పలు సూచనలు చేశారు. శాస్త్రీయ సాగు పద్ధతులు అనుసరిస్తే పంట నాణ్యతతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సిహెచ్. సౌమ్య అధిక సాంద్రత పత్తి సాగు విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈ విధానంలో ఎకరాకు మొక్కల సంఖ్య పెరగడం వల్ల అధిక దిగుబడులు సాధ్యమవుతాయని, పంట కాలం తగ్గడంతో పాటు యాంత్రీకరణకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. కూలీల వ్యయం తగ్గడంతో పాటు పంట కోత అనంతరం మరో పంట సాగు చేసే అవకాశం ఉండటంతో రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని చెప్పారు. అలాగే గులాబీ రంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, లింగాకర్షక బుట్టల వినియోగం, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర చీడపీడల నివారణ పద్ధతులపై రైతులకు శాస్త్రీయ సూచనలు అందించారు. కార్యక్రమంలో రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు శాస్త్రీయ సమాధానాలు ఇచ్చారు. అనంతరం రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ అధిక సాంద్రత పత్తి సాగు ద్వారా మంచి దిగుబడులు, అధిక ఆదాయం పొందినట్లు తెలిపారు. ఈ కిసాన్ మేళాలో వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సిబ్బంది, రైతు ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






# మహిళా పోలీస్ స్టేషన్‌కు కొత్త భవనం..

**స్థల పరిశీలన చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**హన్మకొండ, 27 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

మహిళలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు నూతన మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం సంబంధిత పోలీసు అధికారులతో కలిసి భీమారం ప్రాంతంలోని పూర్వ సీఆర్‌పీఎఫ్ క్యాంపులో స్థల పరిశీలన నిర్వహించారు. ప్రస్తుతం సుబేదారి పోలీస్ స్టేషన్ ఆవరణలో కొనసాగుతున్న మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు మరింత చేరువగా, సౌకర్యవంతమైన ప్రాంతంలో ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ పరిశీలన చేపట్టారు. హనుమకొండ జిల్లా నలుమూలల నుంచి వచ్చే మహిళా బాధితులు సులభంగా చేరుకునే విధంగా, ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా, అవసరమైన మౌలిక వసతులు కల్పించే అంశాలను కమిషనర్ పరిశీలించారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌కు అవసరమైన స్థలం, బాధితులు మరియు సందర్శకుల కోసం వాహన పార్కింగ్, నిరీక్షణ ప్రాంతాలు, ఇతర సదుపాయాలపై అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వరంగల్ నగరంలోని గోపాలస్వామి దేవాలయం సమీపంలో ఉన్న పూర్వ రీజినల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ భవనం, కాకతీయ వైద్య కళాశాల సమీపంలోని పోలీస్ శాఖకు చెందిన స్థలాలను కూడా కమిషనర్ పరిశీలించారు. కమిషనరేట్ ఆధీనంలో ఉన్న ఈ స్థలాలను భవిష్యత్‌లో ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఎలా వినియోగించాలి, ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలనే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, క్రైమ్స్ ఏసీపీ సదయ్య, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, కేయంసీ, సీసీఎస్, మట్టెవాడ, వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, రాఘవేందర్, కరుణాకర్, సుజాత, ఆర్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలి..

**జూలై 2న భూపోరాటం: పర్లపల్లి శ్రీశైలం**



**వరంగల్, 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వ భూములను ఉద్యమకారులకు స్వయంగా పంపిణీ చేసే ఉద్యమానికి దిగుతామని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ వరంగల్ వెస్ట్ ఇన్‌చార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం హెచ్చరించారు. జూలై 2న హైదరాబాద్‌లోని ఉప్పల్ బాగాయిత్ ప్రభుత్వ భూముల్లో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల చొప్పున ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో చేపట్టనున్న భూపోరాటానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులు నేటికీ ప్రభుత్వ గుర్తింపు, సంక్షేమ పథకాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లుగానే తెలంగాణలో కూడా ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం, ప్రత్యేక గుర్తింపు కార్డులు, నెలవారీ పెన్షన్ అందించాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యమకారులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి నడిపెల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు గొంగడి రంజిత్ కుమార్, జిల్లా సీనియర్ నాయకుడు బండారి సుమన్ పటేల్, అడ్వకేట్ చింత రమాదేవి, జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు భాష బోయిన రవీందర్ యాదవ్, ఎర్రోళ్ల అరుణ, సంపత్, జేరిపోతుల రమేష్, చిలువేరు రమేష్, రాము చారి, చుక్క ప్రభాకర్, మాటేడు కుమారస్వామి, లక్ష్మణ్ చారి తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ముంబైలో భారీ ఉగ్రకుట్ర భగ్నం

**ముంబై,జూన్ 27 (జై భీమ్ న్యూస్) :**

ముంబై పోలీసులు తాజాగా భారీ కుట్రను భగ్నం చేశారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ప్రజలకు ఎలుకల మందు నింపిన విషపు గుళికలు పంపిణీ చేసేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 14,900 విషపు గుళికలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఫయాజ్ ప్రేమ్‌జీగా గుర్తించారు. అతడు పుణెలోని విమాన్ నగర్ ప్రాంతంలో ఉంటున్నాడని చెప్పారు. పెయింట్ షాపు నిర్వహిస్తాడని తెలిపారు. నిందితుడు కొన్ని రోజులుగా ముంబైలోని డోంగ్రీ ప్రాంతంలోని ఒక డార్మిటరీలో ఉంటున్నట్టు పోలీసులు గుర్తించారు. జేజే, బైకుల్లా ప్రాంతాల మీదుగా మొహర్రం ఊరేగింపు వెళుతున్న సమయంలో నిందితుడు అక్కడున్న వారికి విషపు గుళికలను పంచే ప్రయత్నం చేసే సమయంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 30 వేల గుళికలను రెడీ చేసేందుకు ఫయాజ్ ప్రయత్నించినట్టు పోలీసులు గుర్తించారు. 2019-25 మధ్య కాలంలో అతడు పలుమార్లు ఇరాన్, ఇరాక్‌లను సందర్శించినట్టు కూడా పోలీసుల దర్యాప్తులో బయటపడింది. గతేడాదే అతడు ఏకంగా 19 సార్లు ఇరాన్, ఇరాక్‌లకు వెళ్లివచ్చాడు. ఈ పర్యటనల వెనక అతడి ఉద్దేశం ఏమిటో, దీని వెనుక మరేదైనా పెద్ద నెట్‌వర్క్ ఉండవచ్చనే అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఫయాజ్ సోదరి ప్రస్తుతం ఇరాన్‌లో ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తోంది. అతడి తల్లి కూడా ఇరాన్‌లోనే ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఫయాజ్ డైవర్సీ అని కూడా చెప్పారు. అతడి మొబైల్ ఫోన్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలపై వారు దృష్టిసారించారు.

# 15--20 రోజుల్లో పరకాలను క్లీన్ సిటీగా తీర్చిదిద్దుతాం

**2027 డిసెంబర్ నాటికి అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణమే లక్ష్యం - ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల, 27 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**






పరకాల పట్టణాన్ని రానున్న 15 నుంచి 20 రోజుల్లో పరిశుభ్రమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు నీటి పారుదల, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శనివారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, తహసీల్దార్ విజయలక్ష్మి, ఏసీపీ సతీష్ బాబు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీ నిర్వహణ, తాగునీటి సరఫరా, సిబ్బంది కొరత, అభివృద్ధి పనులపై పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2027 డిసెంబర్ నాటికి పరకాల పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. స్లమ్ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జీ ప్లస్--2 విధానంలో గృహాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది హాజరు పర్యవేక్షణలో పారదర్శకత కోసం రెండు కొత్త బయోమెట్రిక్ యంత్రాలను వెంటనే కొనుగోలు చేయాలని, ప్రస్తుతం ఉన్న యంత్రాన్ని మరమ్మతు చేయాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల డ్రైనేజీల నిర్మాణానికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి నెల అన్ని విభాగాల పనితీరును మున్సిపల్ కమిషనర్ సమీక్షించాలని, మున్సిపల్ కార్యాలయంపై సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల కోసం రూ.4.68 లక్షల వ్యయానికి సభ్యులు ఆమోదం తెలిపారు. మూడు స్వచ్ఛ ఆటోల కొనుగోలు, మున్సిపల్ కార్యాలయంపై సోలార్ పవర్ ఏర్పాటు ప్రతిపాదనలకు కూడా సమావేశం ఆమోదం తెలిపింది. మిషన్ భగీరథ ద్వారా ప్రతి వార్డుకు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ పన్నుల వసూళ్లను 90 శాతానికి పెంచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్సీ కాలనీల్లో ఇంటి నంబర్లు లేని గృహాలకు ఇంటి నంబర్లు కేటాయించే ప్రక్రియపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. మార్కెట్, బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి టౌన్ ప్లానింగ్, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, మున్సిపల్ సిబ్బంది హాజరు కోసం రెండు కొత్త బయోమెట్రిక్ యంత్రాలను కొనుగోలు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ప్రతి వార్డులో ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, స్వచ్ఛ ఆటోలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మరణం లేదా ఆరోగ్య కారణాలతో విధులు నిర్వర్తించలేని పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. ఎస్సీ కాలనీల్లో ఇంటి నంబర్లు లేని ఇళ్ల అంశాన్ని రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కౌశల్ మహోత్సవ్-2026తో యువతకు 5 వేలకుపైగా ఉద్యోగావకాశాలు: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హసన్‌పర్తి, 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కౌశల్ మహోత్సవ్--2026' ద్వారా తెలంగాణ యువతకు భారీ స్థాయిలో ఉపాధి, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ విద్యాసంస్థల చైర్మన్ వొడితల సతీష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, ఈ మహోత్సవం ద్వారా 50కి పైగా ప్రముఖ కంపెనీలు ఒకే వేదికపైకి వచ్చి 5,000కు పైగా ఉద్యోగాలు, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. వేలాది మంది యువత నేరుగా ఇంటర్వ్యూల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తోందని చెప్పారు. కేవలం డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన వారికే కాకుండా, ఐటీఐ, డిప్లొమా అభ్యర్థులు, స్కూల్ డ్రాపౌట్స్ సహా ప్రతి ఒక్కరికీ వారి నైపుణ్యానికి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని వివరించారు. విద్యార్హతలతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారానే నేటి పోటీ ప్రపంచంలో విజయాన్ని సాధించవచ్చని యువతకు సూచించారు. ఇంటర్వ్యూలలో ఈసారి ఎంపిక కాకపోయినా నిరాశ చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణను వినియోగించుకుని మరింత మెరుగైన అవకాశాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన జీవిత అనుభవాలను పంచుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సాధారణ కుటుంబం నుంచి కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ఐపీఎస్ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. లక్ష్యం ఉంటే పట్టుదలతో శ్రమించి ప్రతి యువకుడు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. అనంతరం ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు జాబ్ ఆఫర్ లెటర్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, కిట్స్ విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

**నిండు ప్రాణానికి రెండు చుక్కలు'**
**ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి**
**ప్రతి చిన్నారిని చేరుకునేలా సమగ్ర కార్యాచరణ**
**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



**హన్మకొండ, 27 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, జననం నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. “నిండు ప్రాణానికి రెండు చుక్కలు” అనే నినాదంతో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల 84,301 మంది చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ అందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 460 పోలియో బూత్‌లు, 27 మొబైల్ బృందాలు, 12 ట్రాన్సిట్ బృందాలు, 27 పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు 1,804 మంది సిబ్బందిని నియమించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ (ఆదివారం) జిల్లాలోని గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం 29, 30 తేదీల్లో మొదటి రోజు వ్యాక్సిన్ తీసుకోలేని చిన్నారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. పోలియో నిర్మూలనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ఏ ఒక్క చిన్నారి కూడా వ్యాక్సిన్‌కు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని, సమీప పోలియో కేంద్రానికి తమ చిన్నారులను తీసుకువచ్చి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కోరారు.

# మరో అవినీతి చేప అనీశా వలలో..!

**రూ.25 వేల లంచం తీసుకుంటూ పంచాయతీ కార్యదర్శి అరెస్ట్**

**ఖమ్మం, 27 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ సేవల కోసం లంచం డిమాండ్ చేసిన ఓ పంచాయతీ కార్యదర్శి అవినీతి నిరోధక శాఖ (అనీశా) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం భానాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేష్‌ను రూ.25 వేల లంచం స్వీకరిస్తుండగా అనీశా అధికారులు శనివారం పట్టుకున్నారు. అధికారుల వివరాల ప్రకారం, ఫిర్యాదుదారుడి ఇంటి స్థలంలో నిర్మిస్తున్న ఒక గది రేకుల షెడ్‌కు భవన నిర్మాణ అనుమతి ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు ఇంటి నంబర్ కేటాయించేందుకు పంచాయతీ కార్యదర్శి రూ.25 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించగా, అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చుపన్ని నిందితుడిని పట్టుకున్నారు. ముదిగొండ మండలంలోని రైతు వేదిక సమీపంలో ఫిర్యాదుదారుడి నుంచి లంచం స్వీకరిస్తున్న సమయంలో అధికారులు దాడి చేసి కార్యదర్శిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, అతని వద్ద నుంచి రూ.25 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు తమ్మిశెట్టి సురేష్‌ను అరెస్టు చేసిన అధికారులు, వరంగల్‌లోని ఎస్పీఈ--అనీశా కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ సేవల కోసం ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాలని అధికారులు ప్రజలకు సూచించారు.



# విద్య వ్యాపారంగా మారిందా..?

**అనుమతులు లేని పాఠశాలలు.. ఒకే రిజిస్ట్రేషన్‌తో పలు బ్రాంచీలు.. ప్లేగ్రౌండ్లు లేకుండానే బోధన..!**
**ఫీజుల పేరిట లక్షల వసూళ్లు.. పుస్తకాలు, యూనిఫాంలు కూడా స్కూల్ నుంచే కొనాలంటూ ఒత్తిడి..!**
**నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**

**హన్మకొండ జిల్లా, 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై తల్లిదండ్రుల నుంచి తీవ్రస్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. విద్యను సేవా రంగంగా కాకుండా లాభదాయక వ్యాపారంగా మార్చి వేలాది కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నారుల భవిష్యత్తు పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా కొన్ని విద్యాసంస్థలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు, ప్రాథమిక తరగతులకు రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు, హైస్కూల్ విద్యార్థులకు రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ట్యూషన్ ఫీజుతో పాటు అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫండ్, కంప్యూటర్ ఫీజు, స్మార్ట్ క్లాస్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, పరీక్షల ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు వంటి పేర్లతో అదనపు వసూళ్లు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంతటితో ఆగకుండా యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు, స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ సామగ్రి తదితర వస్తువులను పాఠశాలలు సూచించిన బుక్ స్టోర్ల నుంచే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నారని చెబుతున్నారు. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వస్తువులను రెండింతలు, మూడింతల ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు ఆర్జిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొంతమంది తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తే తమ పిల్లలపై వివక్ష చూపుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అడ్మిషన్ సమయంలో మొత్తం ఫీజులో కనీసం సగం మొత్తాన్ని ముందుగానే చెల్లిస్తేనే ప్రవేశం ఇస్తున్నారని, మిగిలిన ఫీజు చెల్లింపులో ఆలస్యం జరిగితే విద్యార్థులను తరగతులకు అనుమతించకపోవడం, పరీక్షలకు కూర్చోనివ్వబోమని హెచ్చరించడం వంటి చర్యలు తీసుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యను హక్కుగా కాకుండా వ్యాపార వస్తువుగా మార్చడం బాధాకరమని వారు అంటున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలలు పూర్తి స్థాయి ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని విద్యాసంస్థలు ఒకే రిజిస్ట్రేషన్ లేదా ఒకే గుర్తింపు సంఖ్యతో పలు ప్రాంతాల్లో శాఖలు నిర్వహిస్తున్నాయని, ప్రతి శాఖకు విడివిడిగా అనుమతులు తీసుకోకుండా విద్యా సంస్థలను నడుపుతున్నారని సమాచారం. ఇటువంటి విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పిల్లల సమగ్ర అభివృద్ధికి అత్యంత అవసరమైన ప్లేగ్రౌండ్లు లేకుండానే అనేక పాఠశాలలు నడుస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరిపడా తరగతి గదులు, విశాలమైన ఆట స్థలాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీరు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు వంటి కనీస మౌలిక వసతులు లేకపోయినా భారీ ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో కూడా అనేక పాఠశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలకు నిర్దిష్ట ప్రమాణాలు, మౌలిక వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, భవన భద్రత, ఆట స్థలం, అగ్నిమాపక అనుమతులు తప్పనిసరి అయినప్పటికీ, వాటిని అమలు చేయకుండా విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు అన్ని ప్రైవేట్ పాఠశాలలకు తప్పనిసరిగా పునరుద్ధరణ (రిన్యూవల్) అనుమతులు జారీ చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అన్ని నిబంధనలు పాటించిన పాఠశాలలకే అనుమతులు ఇవ్వాలని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. సేవా నియమాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో సుమారు 170 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా, వాటిలో దాదాపు 50 వరకు పాఠశాలల అనుమతులు, మౌలిక వసతులు, ప్రభుత్వ నిబంధనల అమలుపై సందేహాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ సంబంధిత అధికారుల తనిఖీలు నామమాత్రంగానే జరుగుతున్నాయని, ఫిర్యాదులు వచ్చినా పెద్దగా చర్యలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలు, ఒకే రిజిస్ట్రేషన్‌తో పలు బ్రాంచీలు నిర్వహిస్తున్న యాజమాన్యాలు, ప్లేగ్రౌండ్లు లేకుండా బోధన కొనసాగిస్తున్న విద్యాసంస్థలు, అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అవసరమైతే గుర్తింపులు రద్దు చేయడం, భారీ జరిమానాలు విధించడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం వంటి చర్యలు తీసుకున్నప్పుడే ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని వారు స్పష్టం చేస్తున్నారు.




# ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్‌ను ఏఆర్‌కు అటాచ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు

**ఆరోపణలపై విచారణకు ఆదేశాలు**
**నివేదిక వచ్చే వరకు ఏఆర్‌లో కొనసాగనున్న ఇన్‌స్పెక్టర్**




**వరంగల్, 27 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావును ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్)కు అటాచ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావుపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు వాటిని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. విచారణ పూర్తై నివేదిక అందే వరకు శ్రీధర్‌రావును ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ విధుల నుంచి తప్పించి ఏఆర్‌కు అటాచ్ చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. విచారణలో వాస్తవాలు తేలిన అనంతరం తదుపరి పరిపాలనా చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీస్ శాఖలో పారదర్శకత, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఆరోపణలు వచ్చిన అధికారులపై నిష్పాక్షిక విచారణ నిర్వహించడం శాఖలో సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని అధికారులు పేర్కొంటున్నారు. కాగా, విచారణ పూర్తయ్యే వరకు శ్రీధర్‌రావుపై వచ్చిన ఆరోపణలు ఇంకా నిర్ధారణ కాలేదని, విచారణ నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

## భద్రతపై ఆర్‌ఎస్‌కు ఆందోళన అవసరం లేదు

హైదరాబాద్,జూన్ 27 (జై భీమ్ న్యూస్): ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రతపై అనుమానాలు అవసరం లేదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తన వ్యక్తిగత భద్రత విషయంలో అనవసర అనుమానాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఆయన భద్రతకు సంబంధించి అవసరమైన నిర్ణయాలు పోలీసు శాఖ తీసుకుంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన భద్రతను తగ్గించుకున్నారని దయాకర్ తెలిపారు. సీఎం కాన్వాయ్‌లో గతంలో ఉండే జామర్, అంబులెన్స్ వంటి వాహనాలు ప్రస్తుతం లేవని, మొత్తం మూడు వాహనాలతోనే ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా, సీఎం ప్రయాణాలకు ప్రత్యేక ట్రాఫిక్ క్లియరెన్స్ కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ముప్పు లేదని కేంద్ర ప్రభుత్వమే ప్రకటిస్తోందని దయాకర్ గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత భద్రత అంశాన్ని ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఒకవేళ తనకు అదనపు భద్రత అవసరమని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ భావిస్తే, సంబంధిత పోలీసు శాఖకు అధికారికంగా విజ్ఞప్తి చేసుకోవచ్చని దయాకర్ సూచించారు. భద్రత కల్పించాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పూర్తిగా భద్రతా సంస్థలే అంచనా వేసి నిర్ణయం తీసుకుంటాయని ఆయన స్పష్టం చేశారు.

# అంబాల ఎస్సీ కాలనిలో దొంగల కలకలం..!

**భయం గుప్పిట్లో గ్రామస్తులు**
**ఒంటరి మహిళలే లక్ష్యంగా దొంగల సంచారం..? పోలీసుల గస్తీ పెంచాలని ప్రజల విజ్ఞప్తి**
**అనుమానస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తుల విన్నపం**

**కమలాపూర్, 27 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

అంబాల గ్రామంలోని ఎస్సీ కాలనిలో రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళనకు దారితీస్తోంది. గత కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు కాలనిలో తిరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో కాలనీవాసులు రాత్రివేళ నిద్రలేక అప్రమత్తంగా గడుపుతున్నారు. చిన్న శబ్దం వినిపించినా దొంగలు వచ్చారేమోననే ఆందోళనతో ప్రజలు ఇళ్ల బయటకు వచ్చి పరిశీలిస్తున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఉద్యోగాల నిమిత్తం కుటుంబ సభ్యులు బయట ఉన్న ఇళ్లు, వృద్ధులు నివసించే గృహాలు, ఒంటరిగా జీవిస్తున్న మహిళల ఇళ్ల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, కొందరు వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో ఇళ్ల తలుపులు, కిటికీలు పరిశీలించడం, ఇళ్ల చుట్టూ తిరగడం వంటి అనుమానాస్పద చర్యలకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. దీంతో మహిళలు, వృద్ధులు తీవ్ర భయంతో కాలం గడుపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దొంగల భయంతో గ్రామ యువకులు స్వచ్ఛందంగా కాపలా నిర్వహిస్తున్నప్పటికీ, అనుమానాస్పద వ్యక్తుల సంచారం పూర్తిగా ఆగలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రతి రాత్రి ఎలాంటి సంఘటన జరుగుతుందోననే భయం వెంటాడుతోందని వారు చెబుతున్నారు. గ్రామంలో అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగా వెలగకపోవడం, కొన్ని వీధులు పూర్తిగా చీకటిలో ఉండడం వల్ల దొంగలకు అవకాశం లభిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే చెడిపోయిన వీధి దీపాలను మరమ్మతు చేయడంతో పాటు కాలనీలో కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా రాత్రివేళల్లో పోలీసుల గస్తీని మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకముందే పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కాలనీవాసులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక పోలీసు అధికారులు స్పందించి, కాలనీలో పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి, భద్రతపై విశ్వాసం కల్పించేలా రాత్రి గస్తీని బలోపేతం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అర్హుల ఓట్లు తొలగించకుండా చూసుకోవాలి



**సర్ కార్యక్రమాన్ని సీరియస్‌గానే తీసుకోవాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**రంగారెడ్డి,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం,ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండిప్రతి కార్యకర్తకు పార్టీ తరపున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి? ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా . బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది.. రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఓయూ వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే.. పదేళ్ల పాలన సాగింది. ప్రజాసంక్షేమం.. ప్రగతిపథం.. రెండు జోడెడ్లలా ముందుకు సాగాయి. ఇవాళ బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించండి. కేసీఆర్‌కు పదవులు కొత్త కాదు. ఎన్నో పదవులను త్యాగం చేశారని.. 50 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కేసీఆర్ సొంతం కేటీఆర్ పేర్కొన్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**నేటి శ్రీవాణి కరెంట్ బుకింగ్ రద్దు**

**తిరుమల,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

వరుస సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో దర్శనాలకు సమయం పెరుగుతోంది. ఈ క్రమంలో ఆదివారం నాటి శ్రీవాణి టిక్కెట్ల కౌంటర్‌ను రద్దు చేశారు. అధికార యంత్రాంగంతో కలిసి తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి క్యూలైన్లను శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జూన్ నెలలో పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు చెప్పారు. రోజుకు 80 వేల మందికిపైగా దర్శనాలు చేయిస్తున్నాం. శనివారం లక్షన్నర మందికిపైగా దర్శనానికి వచ్చి వేచి ఉన్నారు. ఆదివారం కూడా రద్దీ కొనసాగే అవకాశం ఉంది. అందుకే నేటి శ్రీవాణి కరెంట్ బుకింగ్ టికెట్లు, వీఐపీ సిఫార్సు లేఖలపై ఇచ్చే దర్శనాలు రద్దు చేశాం. భక్తులకు సేవలందిస్తూ భద్రతను పర్యవేక్షిస్తున్నాం అని వెంకయ్య చౌదరి తెలిపారు. సామాన్యులకు త్వరగా దర్శనం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## తిరుపతి మినహా అన్ని విమానాశ్రయాల్లో బార్లు

**బార్ లైసెన్స్‌లకు ఎక్సైజ్ శాఖ ఎత్తర్వులు**

**అమరావతి,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

తిరుపతి మినహా మిగిలిన అన్ని విమానాశ్రయాల్లో బార్‌లు ఏర్పాటు చేయాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విమానాశ్రయాల్లో బార్ లైసెన్స్‌లు మంజూరు చేయాలని ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక విమానాశ్రయ బార్ లైసెన్స్ కింద గరిష్ఠంగా 3 సర్వీసింగ్ పాయింట్లకు అనుమతించింది. 24 గంటల పాటు బార్‌లు తెరుచుకునేందుకు అవకాశం కల్పించింది. అయితే, విమానాశ్రయ కార్యాచరణ అవసరాలకు లోబడి బార్‌లు తెరవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. భద్రతా ఆదేశాలు, శాంతిభద్రతల అవసరాలకు లోబడి పని చేయాల్సి ఉంటుందని తెలిపింది. విమానాశ్రయాల్లో బార్ లైసెన్స్‌ల నిర్వహణపై మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అవలంబిస్తున్న విధానాలను పరిశీలించింది. మంత్రుల బృందం సూచనలతో లైసెన్స్ రుసుము, పని వేళలు, మద్యం అందించే కేంద్రాల కౌంటర్లపై తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## భోగాపురం ప్రారంభ తేదీని త్వరలో ప్రకటిస్తాం: కలెక్టర్

**విశాఖపట్నం,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్న భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ అన్నారు. విశాఖ– భోగాపురం ఎయిర్‌పోర్టు అనుసంధానానికి సంబంధించి 7 రోడ్లలో ఐదింటిని పూర్తి చేసినట్లు చెప్పారు. విశాఖ నుంచి డెడికేటెడ్ ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుతామన్నారు. ఎయిర్‌పోర్టు కోసం డెడికేటెడ్ బస్ బే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, విశాఖ ఎయిర్‌పోర్టు కొనసాగుతుందనీ, దాని కార్యకలాపాలు మాత్రం భోగాపురం నుంచి నిర్వహించబోతున్నట్లు తెలిపారు.

## జూలై 02 నా జరిగే ఉద్యమకారుల భూ పోరాటానికి తరలి రండి, చలో ఉప్పల్ భగయత్

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**
**తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకోట జిల్లా ఇంచార్జ్**



**మానుకోట జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్రం కోసం నాడు మలి దశ పోరాటం లో, ప్రతి ఊరు కూడా ఉద్యమ కాగాడా అయ్యింది, ప్రతి పల్లె బోనం ఎత్తినది, అనేక మంది ఉద్యమకారులు వంట వార్పు, రిలే నిరాహార దీక్షలు, రాస్త రోఖోలు, ఎవరికీ తోచిన రూపం లో వాళ్ళు నాడు పోరాడారు. ఊరురా ధూమ్ ధామ్ లతో తెలంగాణ ఉద్యమన్ని మండించారు. అలాంటి ఉద్యమ కారులకు రాష్ట్రం వచ్చి 13 ఏండ్లు గడిచిన ఉద్యమ ఫలితాలు ఎందుకోలేక పోయారు. కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ పార్టీ అని చెప్పుకుంటూనే ఉద్యమ ద్రోహులకు వారి పార్టీ లో, ప్రభుత్వం లో ఆశ్రయం కల్పించింది. ఒక్క రోజు కూడా ఉద్యమ కారులను పట్టించుకోలేదు. ఇప్పుడు వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్యమ కారులకు 250 గజాలు జాగా ఇంటి నిర్మాణానికి కావాల్సిన సహాయం ప్రభుత్వం అందిస్తుంది అని చెప్పి ఇప్పటికి చేయకుండా కమిటీ లతో కాలయాపన చేస్తుంది. కాబట్టి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు శ్రీమతి కల్వకుంట్ల కవిత అమ్మ నాయకత్వం లో ఉద్యమ సంఘాలు అన్ని కూడా పార్టీ లకు అతీతంగా ఏకం అయ్యాయి, వారి సారధ్యం లో జూలై 02 ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం ఉప్పల్ భగయత్ లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి పైన భూ పోరాటనికి సిద్ధం అయ్యింది. తక్షణమే ఉద్యమ కారులకు 250 గజాలు జాగా ఇవ్వాలి, ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి, గుర్తింపు కార్డు లు ఇవ్వాలి, అనే డిమండ్ తో భూ పోరాటనికి సిద్ధం అయ్యింది. కావున మానుకోట జిల్లా నాడు సీమాంధ్ర నాయకులకు కంకర రాళ్లతో యుద్ధ వాతావరణం చూపెట్టిన నేల ఇక్కడున్న ఉద్యమ కారులు పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిస్తున్నాం.

## ఎసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి

### లంచం తీసుకుంటుండగా పట్టివేత

**ఖమ్మం,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేశ్‌ను శనివారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమేష్ కథనం మేరకు.. ముదిగొండ మండలం బాణాపురానికి చెందిన ఓ రైతు తన తండ్రి ఇచ్చిన ఐదు గుంటల స్థలంలో రేకుల గది నిర్మాణానికి, ఇంటి నంబర్ కోసం గత నెల 19న దరఖాస్తు చేసుకున్నాడు. ఇంటి నిర్మాణం అనుమతి, ఇంటి నంబర్ కేటాయించటానికి పంచాయతీ కార్యదర్శి సురేష్.. బాధితుడ్ని రూ .40వేలు లంచం డిమాండ్ చేశారు. అంత నగదు ఇచ్చుకోలేనని రూ .25 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం ముదిగొండలోని రైతు వేదిక వద్ద బాధితుడి వద్ద నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా సురేశ్‌ను రెడ్ హ్యాండ్‌డెగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. అనంతరం బాణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తీసుకొచ్చి విచారణ చేపట్టారు. అక్కడ ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశామన్నారు.

## మార్కెట్‌లో అపరిశుభ్రతను సహించం

**వ్యాపారస్థులకు మేయర్ హెచ్చరిక**

**గోదావరిఖని,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

గోదావరిఖని మార్కెట్ ఏరియాలో 40 ఫీట్ల రోడ్డు నిర్మిస్తామని, అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయిస్తే లైసెన్సు రద్దు చేసి మార్కెట్ నుంచి ఖాళీ చేయిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. ఆయన 39 వ డివిజన్ శివాజీనగర్ కూరగాయల మార్కెట్ ను డిప్యూటీ మేయర్ పీ. ఎల్లయ్య, కార్పొరేటర్ తిప్పారపు మానసతో కలిసి శనివారం సందర్శించారు. మాంసం దుకాణాల వద్ద నెలకొన్న అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ వాహనాలకు చెత్త ఇవ్వకుండా పురుగులు పట్టేదాకా నిల్వ ఉంచడం, మాంసం వ్యర్థాలను కాలువల పడవేయడం గమనించి మరోసారి జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దుకాణాల ముందు చెత్త, రాళ్లు, ఎ÷-లాస్టిక్ కవర్లు, తెరలు, పరదాలు, జాలీలు, శిథిలావస్థలో ఉన్న వస్తువులను తొలగింపచేశారు. నీడ కోసం తాత్కాలిక రేకులు వేసుకోవాలని సూచించారు. పెద్ద కాలువలో పూడిక తొలగించారు. కూరగాయల వ్యర్థాలను మార్కెట్లోనే రీ సైకిలింగ్ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ ప్రక్కన 40 అడుగులకు తగ్గకుండా నూతన రోడ్డు నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 27 (జై భీమ్ న్యూస్) :**

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పక్రియ పారదర్శకంగా జరగాలని, ప్రజలకు ఈ సర్వే పక్రియ అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక సుందరయ్యనగర్‌లో జరిగిన సర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓటర్లకు ఓటరు జాబితా సవరణ పక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు తమ ఓటరు వివరాలు పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎంతో కీలకమని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణేలి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కేఆర్కే ప్రసాద్, బీఎల్వోలు, నాయకులు భజన సతీష్, ప్రసాద్, ఇంగువ రమేష్, వారాల వేణు, పూలపెల్లి సుధాకర్రెడ్డి, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్పీఓ సుధీర్ అన్నారు. శనివారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీఓ మద్ది రామకృష్ణతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, కార్యదర్శి సరోజ, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి

**అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**



**ఖమ్మం,జూన్ 27 (జై భీమ్ న్యూస్):**

పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండలంలోని దుబ్బతండా, లాల్ సింగ్ తండా, జీళ్లచెరువు గ్రామాల్లోని పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ గ్రామాల్లో రూ.16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. వర్షాకాలంలో తండా వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకే త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వానలు పడుతున్నా అభివృద్ధి పనులు కొనసాగుతాయని.. నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, తదితరులు ఉన్నారు.



# విజయ్ సీఎం అయితే రజనీకాంత్ కంగ్రాట్స్ చెప్పలేదని ట్రోల్స్.. విష్ణు విశాల్ ఫైర్

**విజయ్ సీఎం అయితే తనకు అసూయ ఎందుకుంటుందన్న రజనీ**
**రజనీలాంటి గొప్ప వ్యక్తి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందంటూ విష్ణు విశాల్ ఫైర్**
**మౌనాన్ని వ్యక్తిగత శత్రుత్వంగా మార్చి చూడొద్దని హితవు**



దళపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్ ఆయనకు కంగ్రాట్స్ చెప్పలేదంటూ సోషల్ మీడియాలో నెగెటివ్ ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, రజనీకాంత్ మీడియా ముందుకు వచ్చి "విజయ్ సీఎం అయితే నాకెందుకు అసూయ ఉంటుంది? నేను ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారు" అంటూ అసహనం వ్యక్తం చేయాల్సి వచ్చింది. తాజాగా ఈ ఇష్యూపై కోలీవుడ్ నటుడు విష్ణు విశాల్ తీవ్రంగా స్పందించారు. తన తాజా చిత్రం 'మట్టి కుస్తీ 2' ప్రమోషన్స్ వేదికగా విష్ణు విశాల్ స్పందిస్తూ... నాలుగు రోజులు ఎవరైనా సెలబ్రిటీ మౌనంగా ఉంటే చాలు.. సొంతంగా ఊహాగానాలు రాసేస్తున్నారని మండిపడ్డారు. కొన్ని విషయాల్లో రజనీకాంత్ సైలెంట్‌గా ఉన్నందుకు ఆయనపై నెగెటివిటీ స్ప్రెడ్ చేశారని విమర్శించారు. చివరకు తలైవా మైక్ ముందుకు వచ్చి... తనకు విజయ్‌పై ఎలాంటి కుళ్లు లేదని క్లారిటీ ఇచ్చుకోవాల్సి రావడం చాలా బాధాకరమన్నారు. భారతీయ సినీ రంగంలో రజనీకాంత్ సాధించిన విజయాలు, ఆయన ఇమేజ్ వేరే లెవెల్ అని విష్ణు చెప్పారు. అలాంటి గొప్ప వ్యక్తికి ఇంకొకరిపై అసూయ ఉందనడం సరి కాదని అన్నారు. సినిమా రంగంలో ఉండే మౌనాన్ని వ్యక్తిగత శత్రుత్వంగా మార్చి చూడొద్దని సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లకు విజ్ఞప్తి చేశారు.

# టాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 'వందేమాతరం' తనయుడు

**హీరోగా పరిచయమవుతున్న వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్**
**టాలీవుడ్‌లో అడుగుపెడుతున్న మరో సినీ వారసుడు**
**రొమాంటిక్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న చిత్రం**
**పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన సినిమా**
**జూన్ 29 నుంచి రెగ్యులర్ షూటింగ్**



టాలీవుడ్‌లో వారసుల రాక కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతో మంది స్టార్లు, టెక్నీషియన్ల పిల్లలు ఇండస్ట్రీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో యువకుడు చేరాడు. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్ హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్నాడు. సుస్వర తరంగ్ హీరోగా వీరేష్ కోకా దర్శకత్వంలో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. సురవి విజన్స్ బ్యానర్‌పై పి. చక్రధర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు డాలీ క్లాప్ కొట్టగా, గంటా రవితేజ (టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు కుమారుడు) కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత నల్లమలుపు బుజ్జి చిత్రబృందానికి స్క్రిప్ట్ అందజేశారు. ఈ చిత్రంలో సుస్వర తరంగ్ సరసన దివ్యాని మొండల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రాఫర్‌గా, బిబిన్ అశోక్ సంగీత దర్శకుడిగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ నెల 29 నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. తండ్రిలాగే తనయుడు కూడా ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంటాడో లేదో చూడాలి.






# తల్లిని స్మరించుకున్న మాధురి దీక్షిత్

"నిన్ను తలచని రోజు లేదు" అంటూ భావోద్వేగ పోస్టు

బాలీవుడ్ ప్రముఖ నటి మాధురి దీక్షిత్ తన తల్లి స్నేహలతా దీక్షిత్ జన్మదిన సందర్భంగా ఆమెను భావోద్వేగంగా స్మరించుకున్నారు. తల్లిని తలచని రోజు లేదని, జీవితంలోని ప్రతి చిన్న క్షణంలోనూ ఆమె సాన్నిధ్యాన్ని అనుభవిస్తున్నానని తెలిపారు. తన సామాజిక మాధ్యమాల్లో తల్లితో కలిసి ఉన్న ఫోటోలను పంచుకున్న మాధురి, "పుట్టినరోజు శుభాకాంక్షలు అమ్మా... నిన్ను తలచని రోజు లేదు. జీవితంలోని ప్రతి చిన్న క్షణంలోనూ నీ ఉనికిని నేను అనుభవిస్తున్నాను" అంటూ హృదయాన్ని హత్తుకునే సందేశాన్ని పంచుకున్నారు. అలాగే, "నీ ప్రేమ, నీ బలం, నీ ఆప్యాయత మాకు ప్రతి రోజూ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాం. ప్రేమతో ఈ రోజు నిన్ను స్మరించుకుంటున్నాం" అని పేర్కొన్నారు. మాధురి తల్లి స్నేహలతా దీక్షిత్ 2023 మార్చి 12న ముంబైలోని వారి నివాసంలో 91 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఆమె మరణం కుటుంబ సభ్యులను, అభిమానులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. సినీ ప్రస్థానానికి వస్తే, 70కు పైగా హిందీ చిత్రాల్లో నటించిన మాధురి దీక్షిత్ బాలీవుడ్‌లో అగ్రనటిగా, అత్యుత్తమ నర్తకిగా విశేష గుర్తింపు పొందారు. భారతీయ సినీ పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన ఆమె, కోట్లాది అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.



# వైజాగ్‌లో 'మా ఇంటి బంగారం' విజయోత్సవం.. సీక్వెల్ ఉంటుందని ప్రకటన

**సినిమాకు సీక్వెల్ ఉంటుందని ప్రకటించిన నిర్మాత రాజ్ నిడిమోరు**
**విడుదలకు ముందు ఫలితంపై ఆందోళన చెందానన్న సమంత**
**డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన బ్యానర్ ఆవిష్కరించిన చిత్రబృందం**
**వేడుకకు హాజరైన సీనియర్ నటీమణులు గౌతమి, లక్ష్మి**

నటి సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర బృందం విశాఖపట్నంలో విజయోత్సవ వేడుకను నిర్వహించింది. శుక్రవారం సాయంత్రం ఆర్‌కే బీచ్ సమీపంలోని గోకుల్ పార్క్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి సందడి చేశారు. ఇదే వేదికపై సినిమాకు సీక్వెల్ ఉంటుందని నిర్మాత రాజ్ నిడిమోరు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ, సినిమా విడుదలకు ముందు ఫలితంపై కొంత ఆందోళన చెందినప్పటికీ, ప్రేక్షకులు ఈ చిత్రాన్ని విశేషంగా ఆదరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనారోగ్యం తర్వాత తాను తిరిగి సినిమాల్లో నటించడానికి తన భర్త, నిర్మాత రాజ్ నిడిమోరు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు.



విశాఖ ప్రజలు తనపై ఎల్లప్పుడూ చూపే ప్రత్యేక అభిమానాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ, వైవిధ్యభరితమైన కథలను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. సమంత అద్భుత నటన సినిమాకు ప్రధాన బలమని ఆమె కొనియాడారు. అనంతరం, పోలీసుల సమక్షంలో "నో డ్రగ్స్, ఎడ్యుకేషన్ ఈజ్ ప్రెషియస్" అనే అవగాహన బ్యానర్‌ను సమంత ఆవిష్కరించారు. గర్భవతిగా ఉన్న సమంతకు మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఆశీర్వదించడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమంత సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందింది. జూన్ 19న విడుదలైన ఈ యాక్షన్-డ్రామా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నటీమణులు గౌతమి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.